18వ వసంతంలోకి
# సూర్య
## అన్నమయ్య
గురువారం 13 మార్చి 2025 : పేజీలు 8




# యువత పోరు కాదు... జైలు పోరు చేయాలి

-అవినీతి పార్టీ పుట్టినరోజున ప్రజలు బాధపడాలి,,,

-మీ పార్టీ పుట్టుక పై మీరే పోరు చేస్తే ఎలా?

-యువత పోరు ఎందుకో?

-యువతకు న్యాయం చేస్తున్నది మా ప్రభుత్వమే,,

-వైసిపి యువత పోరుపై చమర్తి ఆగ్రహం,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** వైసిపి నాయకులు యువత పోరు కు బదులు జైలు పోరు చెయ్యాలని,చదువుకున్న యువత ఎన్ని సార్లు బుద్ధి చెప్పినా జగన్నాటక సూత్రదారి సైన్యం తీరు మారదని,వారి అవినీతిని కప్పి పుచ్చుకునేందుకు రకరకాల విన్యాసాలు చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు వైసిపి యువత పోరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ అవినీతి వైసిపి పార్టీ పుట్టిన రోజున యువత పోరు చేపడుతున్నారు అంటే వారి పార్టీ అవినీతిని కప్పి పుచ్చుకునేంద్దుకు అని అర్థం అవుతుందని,యువత పేరుతో నాటకాలు చేయడం తప్ప, వైసిపివారికి వేరే పనిలేదని, కనీసం సంవత్సరం పాటు కూడా ప్రతిపక్షంలో ఉండలేక ఆవిర్భావ రోజునే రోడ్లపై ప్రజలను మాయ చేసేందుకు చేస్తున్న నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారనీ ఆయన తెలిపారు. అందుకే ప్రతి పక్షంలో ఉన్నపుడు, అధికారంలో ఉన్నపుడు పట్టభద్రులు మమల్ని గెలిపించారని, యువతను అడ్డం పెట్టుకొని అక్రమాల పార్టీ నాటకాలు ఎన్ని చేసినా ఉపయోగం లేదని, జగన్నాటకాలు చూసే ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వలేదని,వైసిపి ఏ పోరు చేసినా ప్రజా మద్దతు ఉండదన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల భవిష్యత్తు కోసం నిత్యం తపించే నాయకుడు చంద్ర బాబు నాయుడు అని, యువతకి ఆదర్శంగా యువ నేత నారా లోకేష్ ఉన్నారని, ఎవరు యువతకు ఏం చేశారో ఎమ్మెల్సీ ఫలితాలు నిదర్శనం అని,

మిగతా 2లో



# టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

-ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి సాధనకు కృషి చేయాలి

-కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు స్పష్టమైన నివేదికలు రూపొందించాలి

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ ప్రణాళికలో భాగంగా.. ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం విజయవాడ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 10వ తరగతి పరీక్షల నిర్వహణ, కలెక్టర్ల కాన్ఫరెన్స్, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర, సానుకూల ప్రజా అవగాహన, పి-4 మోడల్ సర్వే అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీసీకి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పి విద్యాసాగర్ నాయుడు, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న 20 శాతం అత్యంత నిరుపేదల అభ్యున్నతికి స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 సాకారం దిశగా ప్రభుత్వ, దాతల, ప్రజల, భాగస్వామ్యంతో (పి-4) ద్వారా ఉన్నతంగా ఉన్న 10శాతం ప్రవాసులు మరియు అధిక

మిగతా 2లో



# నిరుద్యోగ యువత కోసం నేనున్నా...

-ఉద్యోగాల కోసం నేను పరిశ్రమల దగ్గరకి వెళ్లి అడుగుతా,,,

-జాబ్ మేళాకు చంద్ర బాబు,లోకేష్ స్ఫూర్తి,,,

-నా నియోజక వర్గం నాకు చేతనైనంత చేస్తా,,,

-ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరూ చంద్రబాబు లోకేష్‌కి రుణపడి ఉండాలి,,,

-భవిష్యత్తులో కూడా మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు,,,

-అర్హులైన ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం చూపించేలా చర్యలు,,,

-రైల్వే కోడూరు జాబ్ మేళాకు పోటెత్తిన నిరుద్యోగులు,,,

-ఉద్యోగం పొంది, ధన్యవాదాలు తెలిపిన యువత,,,

-పంతగాని ఆధ్వర్యంలో జాబ్ మేళా సూపర్ సక్సెస్,..

2లో



తాను పుట్టిన ఊరికి, రాజకీయాలలో తన మాటకు విలువ ఇచ్చే వారికి, మన వెంట నడిచిన వ్యక్తులకే కాకుండా నియోజకవర్గం లో కనీసం యువతకైనా మంచి చేయాలని ఉద్దేశంతో తలపెట్టిన జాబ్ మేళా కార్యక్రమం కు అద్భుత స్పందన లభించింది. కేవలం ఒక్క రోజులోనే దాదాపు 600 మంది రైల్వే కోడూరు లో జరిగిన జాబ్ మేళా హాజరై అర్హత ఉన్న ప్రతి ఒక్కరు ఉద్యోగం సంపాదించుకొని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇలాంటి నాయకుడు ఉన్న పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి, యువనేత నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధ వారం రైల్వేకోడూరులో జరిగిన జాబ్ మేళాలో ఉద్యోగం పొంది జాయి నింగ్ లెటర్ తో యువత కళ్ళల్లో కనిపించిన ఆనందం చూస్తుంటే నిజంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగం ఎంత అవసరమో, రైల్వే కోడూరు ప్రాంతం లో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఎందుకు గల్ఫ్ బాట పడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలోని అర్చన విద్యా సంస్థల యందు నిర్వహిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. బుధ వారం జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ

మిగతా 2లో






## రాజంపేట పట్టణ గేటుఫీజు వసూలుకు వేలంపాట

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలోని వ్యాపారులకు గేటు ఫీజు వసూలు చేసుకునే గుత్త హక్కుకు సంబంధించిన వేలంపాటను నేడు అనగా గురువారం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి ఈశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. వేలంపాటలో గెలుపొందిన వారు 01-04-2025 నుండి 31-03-2026 వరకు గుత్తకు అర్హులన్నారు. వీరు రోజువారి మార్కెట్, వారపు సంత మార్కెట్, బస్టాండు, జంతు వధశాల సంబంధించిన గేటు ఫీజులు వసూలుకు గుత్తహక్కులన్నారు. ఈ వేలం పాట గురువారం మధ్యాహ్నం 11:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, వేలంలో పాల్గొన్నవారు 11 గంటల లోపల డిమాండ్ డ్రాఫ్ట్, వాల్యూషన్ పత్రాలు సమర్పించి బహిరంగ వేలంలో పాల్గొనాలన్నారు.

## పోటాపోటీగా బహిరంగ వేలం పాట

**కలికిరి మేజర్ న్యూస్ :** పంచాయతీ ఈ ఓ ఆధ్వర్యంలో జరిగిన వేలంపాటను పోటాపోటీగా నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవో అశోక్ ఆధ్వర్యంలో జరిగిన వేలంపాట కార్యక్రమానికి డిఎల్పిఓ నాగరాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారపు సంతకు నిర్వహించిన వేలం పాటలో 16 లక్షల రూపాయలకు అశోక్ కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. కాగా ప్రవేట్ బస్టాండ్ 2 లక్షల మూడు వేలకు ఇస్మాయిల్ భాష, దినసరి కూరగాయల మార్కెట్ 3 లక్షలకు అల్లావుద్దీన్, జంతు వధశాల 90 వేలకు ఎంఎల్ రాజా దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో కలికిరి పంచాయతీకి 21,93000 రూపాయల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ పి సిరాజ్ ఉద్దీన్, సర్పంచ్ ఆర్ ఎల్లయ్య, యోగేష్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## యువత పోరు కాదు జైలు పోరు చెయ్యాలి,,,

**(మొదటి పేజీ తరువాయి)**అవినీతి,అక్రమాలు కప్పి పుచ్చుకునేందు కే ఈ నాటకాలు చేస్తున్నారని, ఎవరు ఎన్ని నాటకాలు చేసినా అవినీతి చేసిన వారు జైలుకెళ్ళకు తప్పదని, కావాలంటే జైలులో వైసిపి వారు జైలు పోరు చేపట్టవచ్చని ఆయన సలహా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు, నందలూరు మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య,క్లస్టర్ ఇంచార్జ్ లు కొల్లి రెడ్డయ్య నాయుడు,పసుపులేటి ప్రవీణ్ కుమార్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధులు ప్రక్కదోవ పట్టించి కాజేసిన చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామ జయచంద్ర



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లె మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై చిన్నగొల్లపల్లె సచివాలయం నందు డిఎల్డిఓ విచారించగా అప్పయ్యగారిపల్లె 174420/- సరెడ్డిగారిపల్లె 173695/- సీసీ రోడ్ల నిధుల గురించి సర్పంచ్ రామా జయచంద్ర ను వివరణ కోరగా నిధులు కాజేసిన మాట వాస్తవమే,,రోడ్లు వేయనిది కూడా వాస్తవమే రికవరీ కట్టడానికి సిద్ధంగా ఉన్నానని సర్పంచ్ తెలియజేశారు.. ప్రభాకర్ రాజుకి నోటీసులు ఇచ్చిన కూడా ఈ రోజు హాజరు కాకపోవడం అవినీతి పట్ల ఆయనకు ఉన్న శ్రద్ధ ఏ పాటిదో అర్థం చేసుకోవాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిచెర్ల శివ శంకరయ్య, బీసీ సాధికార సమితి రాజంపేట పార్లమెంట్ కమిటీ మెంబెర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు తెలియజేశారు.. సుధాకర్ రెడ్డి ఇలాంటి అవినీతిపరులు ఉండబట్టి కూడా ఏకపక్షంగా వైఎస్ఆర్సిపి సర్పంచ్ ని వెనకేసుకు రావడం, అభివృద్ధి జరగాల్సిన గ్రామంలో ఇలా చేయడమేంటని, గ్రామాలలో ఇలాంటివీ ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయని గ్రామానికి సంబంధించిన టీడీపీ సీనియర్ నాయకులు ప్రశ్నించగా చూద్దాం, చేద్దామని సర్పంచ్ కి వత్తాసు పలికి కాపాడాలనుకోవడం సిగ్గు మాలిన చర్య అని కరాఖండిగా తెలియజేశారు..అనంతరం అప్పయ్యగారిపల్లె నందు సరెడ్డిగారిపల్లె నందు సీసీ రోడ్లను పరిశీలించి ప్రజలను వివరణ కోరగా 2018-19 లో %చీ=+ూ% లో వేసిన రోడ్లని తెలియజేశారు.. సర్పంచ్ రామా జయచంద్ర,%ూజు% ప్రభాకర్ రాజు 2022 లో 2024 లో పంచాయతీ నిధులు ప్రక్కదోవ పట్టించి నిధులు కాజేసి తెలివిగా వ్యవహరిస్తున్నారని తిన్న రూపాయి రికవరీ చేసే వరకు వదిలే ప్రసక్తే లేదని తెలియజేశారు.. సురేష్ బాబు, సెక్రటరీ రాంమోహన్, ఖదీర్ బాషా, సచివాలయ అధికారులు, గ్రామానికి సంబంధించిన పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు..



## టెన్త్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**సంపన్న వ్యక్తుల సహకారంతో పేదరికం లేని సమాజం స్థాపించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9 నుంచి 25 వరకు ప్రజల విలువైన అభిప్రాయాలను సేకరించడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసిందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించి సర్వేను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 17 నుంచి 31 వరకు జిల్లాలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. పరీక్ష నిర్వహణలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 24 25 తేదీలలో విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన మూడవసారి నిర్వహించే కలెక్టర్ల కాన్ఫరెన్స్ సూటిగా స్పష్టమైన నివేదికలు రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 15న మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఒక్కొక్క నెల ఒక్కొక్క అంశంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఇందులో భాగంగా ఈనెల ప్లాస్టిక్ వాడకం తగ్గించే పద్ధతులపై ప్రజలలో ఉగాన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, స్థిరమైన పద్ధతుల పాటింపు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, రెవిన్యూ, రీసర్వే గ్రామ సభలు తదితరాలలో సానుకూలతపై ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరిస్తోందన్నారు. ఆయా అంశాలలో ప్రగతి సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పి ఫోర్ సర్వేకు సంబంధించిన ప్రచార పత్రాలను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీసీలో డీఆర్ఓ మధుసూదన్ రావు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత కోసం నేనున్నా...





అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్‌బీ పంతగాని నరసింహ ప్రసాద్ ఈ పేరు ఇప్పుడు సైలెంట్ అయింది కానీ, వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తరఫున ప్రజల కోసం, యువత కోసం, రైతుల కోసం, కార్మికుల కోసం నిరంతరం గొంతెతి ప్రశ్నించింది. అయితే ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాటలో నడుస్తూ యువతకు మంచి చేయాలని రైల్వే కోడూరు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నాడు చేపట్టిన జాబ్ మేళాకు విశేషస్పందన లభించడం, ఉద్యోగం పొందిన పలువురు నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత తెలియజేయడం, వైసీపీ చేపట్టిన యువత పోరుకు దీటుగా యువతకు ఉద్యోగం పేరుతో పంతగాని చేపట్టిన జాబ్ మేళాతో పలువురు నిరుద్యోగులకు ఉద్యోగం దొరికింది. మహర్షి అభ్యుదయ సేవా సంస్థ వారి సహకారంతో కనీస విద్యార్హతతో మోటోరోలా, అపోలోఫార్మసీ, ఎస్బిఐ, అమర్‌రాజా కంపెనీలు దాదాపు వేయి ఉద్యోగాల కల్పన లక్ష్యంగా చేపట్టిన జాబ్ మేళాలో దాదాపు 600 మంది నమోదు చేసుకొని అధికశాతం ఉద్యోగం పొందడం తో పంతగాని చేపట్టిన జాబ్ మేళా సూపర్ సక్సెస్ అయ్యింది.

**యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా పనిచేస్తా : పంతగాని నరసింహ ప్రసాద్**

రైల్వే కోడూరు నియోజకవర్గంలోని యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా తానే పరిశ్రమల దగ్గరికి వెళ్లి తమ నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని వేడుకుంటానని, తన వంతు సాయంగా చంద్రన్న అడుగుజాడల్లో, నారా లోకేష్ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలియజేశారు. జాబ్ మేళాలో ఉద్యోగం పొంది , ఆర్డర్ కాపీ తీసుకొని వెళ్తున్న యువతను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎటువంటి పరిశ్రమలు లేక అనేకమంది యువత గల్ఫ్ బాట పడుతూ చాకిరీ చేస్తున్నారని, తాను నమ్మిన సిద్ధాంతం, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం ఒక్కటేనని అత్యధిక యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని ఆయన తెలియజేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన అమర్ రాజా, మోటోరోలా, ఎస్బిఐ, అపోలో ఫార్మసీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రైల్వే కోడూరు యువతకు మరింతగా ఉద్యోగ కల్పన లక్ష్యంగా తిరుపతి ప్రాంతంలో ఉన్న పరిశ్రమలలో మన యువతకు ఉద్యోగాలు వచ్చేలా మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. అతి త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసి, ఉద్యోగ అవకాశాలు ఆశించేవారు అందులో నమోదు చేసుకుంటే ఎక్కడ ఉద్యోగం ఉన్న వారిని వెతుక్కుంటూ వస్తుందని, అందుకు కావలసిన ఏర్పాట్లను అతి త్వరలోనే చేపడుతామని ఆయన తెలియజే శారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో నాయకుల నిర్లక్ష్యమో, పాలకుల అలసత్వము తెలియదు కానీ ఇక్కడ ఎటువంటి పరిశ్రమ లేదని, ఈ ప్రాంతం ఉద్యానవన పంటలకు ప్రసిద్ధి అని, ఇక్కడ పండే పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లి అక్కడ ఫ్యాక్టరీలలో తిను బండారాలుగా తయారు చేసి తిరిగి ఇక్కడే అమ్ముతుంటే మనం కొనుక్కొని తినవలసిన దౌర్భాగ్యం వచ్చిందని, అందుకే భవిష్యత్తులో రైల్వే కోడూరు ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన లక్ష్యంగా పరిశ్రమలు ఏర్పాటు కావాలని, అంతవరకు రైల్వే కోడూరు యువతకు అండగా ఎక్కడ ఉద్యోగ అవకాశాలు ఉన్నా ఒక అన్నగా తాను అండగా ఉంటానని ఆయన తెలియజేశారు. సమయం తక్కువగా ఉన్న జాబ్ మేళా సూపర్ సక్సెస్ కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

**చంద్రబాబు, లోకేష్, పంతగాని, కంపెనీ యాజమానులకు ధన్యవాదాలు**

రైల్వే కోడూరులో జాబ్ మేళా ఏర్పాటు చేసి తమకు ఉద్యోగం వచ్చేందుకు కృషిచేసిన పంతగాని నరసింహ ప్రసాద్ కు, పరిశ్రమల స్థాపనకు చేయూతనందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు, యువనేత లోకేష్ కు, పరిశ్రమలు స్థాపిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము పరిశ్రమల యాజమాన్యాలకు జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువత ధన్యవాదాలు తెలియజేశారు. చదువుకొని ఉద్యోగాలు లేక, ఇతర ప్రాంతాలకు వెళ్లలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రైల్వే కోడూరు కి 30, 40 కిలోమీటర్ల లోనే ఉన్న పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పించడం చాలా ఆనందంగా ఉందని, యువతకు అన్ని విధాల అండగా నిలుస్తున్న వారికి తాము ఎల్లప్పటికీ రుణపడి ఉంటామని, భవిష్యత్తులో కూడా చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే లక్ష్యంతో పనిచేస్తే ప్రతి యువత ప్రభుత్వానికి అండగా ఉంటారని, జాబ్ మేళాలో పాల్గొన్న రోజునే అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం చాలా ఆనందం కలుగుతుందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి యువత తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.



## స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్విని యోగం చేసుకొని భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థులలో దేశ భక్తి, నైతిక విలువలు, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ ఉన్నవారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం ఉంటుందన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఉంటే విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు వెళతారన్నారు. విద్యార్థుల్లో ఇప్పటినుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉప యోగపడుతుందన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. ఈ సందర్భంగా అర్చన విద్యాసంస్థల అధినేత డా పాపిరెడ్డి మదన మోహన్ రెడ్డి ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చన స్కూల్స్ డైరెక్టర్ లక్ష్మి, ఏఎస్ఓసి లక్ష్మీకర్, హెచ్ డబ్ల్యు బి నిర్మల, స్కౌట్ మాస్టర్ లు మార్ల ఓబుల్ రెడ్డి, నాగరాజ, గైడ్ కెప్టెన్లు సుజాత, గోవిందమ్మ, స్వర్ణలత, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా సత్యదేవ సదనం ప్రారంభం

– హాజరైన మహాసంస్థాన పీఠాధీశులు శ్రీశ్రీశ్రీ విద్యా శంకర భారతీ మహాస్వామి





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలంలోని చిట్టిఅన్న వరం, చిప్పిలి గ్రామంలోని శ్రీసత్య నారాయణ స్వామి ఆలయంలో మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య వారి సహకారంతో,శ్రీగాయత్రి అర్ష విద్యామందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణం నందు నూతనంగా నిర్మించిన శ్రీసత్యదేవ సదనంను శ్రీజగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధీశులు శ్రీశ్రీశ్రీ అభినవోద్ధండ విద్యా శంకర భారతీ మహాస్వామి ప్రారంభించారు. బుధవారం ఆలయంలో గోపూజ,గణపతి పూజ, నవ గ్రహ,రుద్ర,లక్ష్మీ నారాయణ హొమములు నిర్వహించిన అనంతరం శ్రీసత్యదేవ సదనం ప్రారంభోత్స వజరిగింది. అలాగేమహాపూర్ణా హుతి, శ్రీసత్యదేవుని వ్రతము నిర్వహిం చి,భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అక్షింతల సుబ్బశర్మ,యల్లంకి సూర్య ప్రకాశ్ రావు, గొల్లాపిన్ని కృష్ణమూర్తి,నెమలి వెంకట రమణ రావు,మునిగోటి రమాదేవి,ఆలయ పాలక మండలి అధ్యక్షుడు కంచేపల్లి అమర నాథ్, ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ,అఖిలబ్రాహ్మణ సేవాసమాఖ్య అధ్యక్షుడు అక్షింతల కుమారస్వామి,ఆలయ ధర్మకర్తలు మహేశ్వరులశివశంకర్, మునిగోటి శ్రీనివాస శర్మ,విరూ పాక్షం దివాకర్,డాక్టర్ ఆలూరు శ్రీకర్,మునిగోటిరెడ్డినాగపద్మకుమార్, వేదాంతంచంద్రశేఖర బాబు,ఆలయ అర్చకులు ఫణితేజ శర్మ ,అక్షింతలశంకర శర్మ,పురోహితులురాజంపేటవాస్థవ్యులు సాయిశర్మ, అన్న సాగరంరవికుమార్, కాటేపల్లి భాస్కరరావు, మునిగోటి చంద్ర శేఖరశర్మ,కైపా ఫణిభూషణ శర్మ,ఆల్వకొండ శ్రీనివాసమూర్తి, మహిళా సభ్యురాండ్లువైద్యం సుబ్బలక్ష్మమ్మ, శ్రీమతి వైద్యంలలితాపరమేశ్వరి,ఉప్పెనెల్లి విజయ లక్ష్మి,అప్పలభట్లశ్రీలత,మహేశ్వరుల యశోదమ్మ,మునిగోటిఉమాలక్ష్మీశర్మ,ఆలూరు కళ్యాణీ,ఆలూరుసుజాత,విరూపాక్షం సుబ్బలక్ష్మీ, ఆల్వకొండ సుధారాణి ,వేదాంతం సుచిత్ర, మోక్షగుండంఉత్పల ,భక్తాదులు పాల్గోన్నారు.

# పీలేరు ఎమ్మెల్యే నల్లారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పంచాయతీ కార్మికులు



**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో గత 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతూ కోట్లాది ప్రజలకు సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను గుర్తించి, వారి వేతనాలను పెంచి ఆదుకోవాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో గళమెత్తిన తీరు హర్షణీయమని ఏపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాసి వెంకటరామయ్య పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పంచాయతీ కార్మికులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ధనాసి వెంకటరామయ్య మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా 27 వేల మంది పంచాయతీ కార్మికులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఎంతో కష్టపడుతున్నారు. వారి సాధకబాధకాలను దృష్టిలో ఉంచుకుని, అసెంబ్లీలో వారికి మద్దతుగా నిలబడి, ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి మా కృతజ్ఞతలు," అని అన్నారు.కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈవో వై. గురుమోహన్ మాట్లాడుతూ, "దేశ ప్రధాని సైతం పారిశుద్ధ్య కార్మికుల పక్షాన నిలబడ్డారు. అదే విధంగా, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రస్తావించి, వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నారు," అని అన్నారు. తెలుగుదేశం రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి (పురుషోత్తం రెడ్డి) రాష్ట్ర బీసీ నాయకులు పురం రామ్మూర్తి మాట్లాడుతూ, "నా నియోజకవర్గం, నా గ్రామం" అనే పరిమితి లేకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసేవే పరమావధిగా పని చేస్తున్న పంచాయతీ కార్మికుల సంక్షేమం కోసం, వారి తరపున అసెంబ్లీలో ఎమ్మెల్యే గళమెత్తిన తీరు అభినందనీయం," అని అన్నారు.కార్యక్రమంలో ఆర్టీసీ ఎన్ఎంయు పీలేరు డిపో గౌరవ అధ్యక్షులు యల్లెల రెడ్డెప్ప రెడ్డి, టిడిపి నాయకులు పోలిశెట్టి సురేంద్ర, రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లారి రియాజ్, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, పంచాయతీ కార్మిక నాయకులు పులి రెడ్డప్ప, ఓబులేసు, చిట్టెమ్మ, రాణెమ్మ పాల్గొన్నారు.

# విద్యార్థులు,యువతను మోసం చేసిన ఘనత వైఎస్సార్సీపీదే

– తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ్ ఆరోపణలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకాపా యువత పోరుబాటని చెప్పి నిరసనలు చేయడం హాస్యాస్పదమని తెలుగు యువత మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు. ఐదేళ్లలో గుర్తుకురాని రీయింబర్స్‌మెంటు,వసతి దీవెన జగన్‌కు ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చిందా, గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్మెంటుని విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్నాడన్నారు. 2014 - 19 టీడీపీ ప్రభుత్వంలో విద్యార్థుల తరపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసింది.కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచార్బాటంతో విద్యా దీవెన వసతి దీవెన అంటూ విద్యార్థుల్ని,వారి తల్లితండ్రుల్ని మోసం చేశాడు.అదేవిధంగా జీవో నెంబర్ 77 తీసుకొని వచ్చింది,పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేసి రాష్ట్రంలోఉన్నవిశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి కారణమైందని వారు తెలిపారు.అలాగే గత వైస్సార్సీపీ ప్రభుత్వంలో పెండింగులో ఉన్న 3480 కోట్ల ఉందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడుతల వారిగా 780 కోట్ల రూపాయలు నేరుగా కళాశాల యాజమాన్యం ఖాతాలోకి జామచేసి విద్యార్థులకు ఎటువంటి సమస్య రాకుండా చూసిందని వైఎస్సార్సీపీ ప్రభుత్వం



చేసిన తప్పును కూటమి ప్రభుత్వం సరిచేసిందని ఆ నైతిక బాధ్యత లేకుండా ఫీజుపోరు పేరుతో విద్యార్థులను వైఎస్సార్సీపీ పార్టీ మోసం చేస్తోందని విమర్శలు గుర్తించారు.

# రూరల్ సీఐ మహమ్మద్ అలీ బదిలీ



**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట రూరల్ సీఐ మహమ్మద్ అలీ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కడప వి ఆర్ లో ఉన్న ఎస్ కుళ్లాయప్ప ను రాజంపేట రూరల్ సీఐ గా నియమిస్తూ కర్నూల్ ఐజి కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిఐ అలీని అన్నమయ్య జిల్లా సైబర్ సెల్‌కు బదిలీ చేశారు. అలాగే రాయచోటి సీఐ చంద్రశేఖర్‌ను కర్నూల్ విఆర్ఓ పంపారు. కర్నూలు జిల్లా ఆలూరు సర్కిల్లో పనిచేస్తున్న బివి చలపతిని రాయచోటి సిఐగా నియమించారు.

# ఆటో నీళ్ల ట్యాంకర్ ఢీ

- ముగ్గురికి గాయాలు
- గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వైద్యులకు సూచించారు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి మండలం, ఒదివీడు సమీపంలో ఆటో నీళ్ల ట్యాంకర్ ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యంఅందించాలనిమంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్థానిక నాయకులకు సూచించారు. సిబ్యాల గ్రామం, తురకపల్లెకు చెందిన ఐదు మంది కూలీలు బుధవారం ఉదయం 8 గంటల సమీపంలో టమోటా పండ్లు కోయుటకు ఆటోలో వెళుతుండగా ఆటో నీళ్ల ట్యాంకర్ ఢీకొని ప్రమాదం జరి గింది. ఈసందర్భంగామంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రమాద సంఘటనను తెలుసుకొని గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వానికి తరలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని స్థానిక నాయకులకు తెలిపారు. గాయపడిన వారిలో ఇద్దరినీ రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి, ఒకరిని కడప రిమ్స్ కు తరలించి వైద్యం అందించడం జరిగింది.



# కారు ఢీ కొనడంతో వ్యక్తి మృతి

**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లి చెరువు కట్ట వద్ద బుధవారం కారు ఢీకొని వ్యక్తి మృతి చెందారు. తిరుమలకు పాదయాత్రగా వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగినట్లుమృతునిబంధువులు తెలియజేశారు. మృతుడువీరపునాయనిపల్లె మండలంఅనుంపల్లిపంచాయతీ చెందిన కొండయ్య (45)గాగుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పుల్లంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# పసుపు రైతును ప్రభుత్వం ఆదుకోవాలి : తులసి రెడ్డి



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఆంధ్ర అయోధ్యగా పేరొందిన ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి నర్రెడ్డి. తులసి రెడ్డి సందర్శించి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు టిటిడి పరిరక్షణలో ఆయనకు స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించి ఆయన గోత్ర నామాలతో జగదభిరామునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కావించారు. అనంతరం ఆయన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో కళ్యాణ వేదికను పరిశీలించారు. బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో చేయాల్సిన పనులన్నీ త్వరగా గుత్తేదారులతో చేయించి బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు టిటిడి అన్ని సౌకర్యాలను కల్పించే విధంగా కృషి చేయాలని టీటీడీ చైర్మన్ కు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మండల పార్టీ కార్యకర్తలతో కలిసి మండలంలోని పసుపు రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన





రైతులతో మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని వారి కష్టాలలో భాగం పంచుకోవడమే వారి ధ్యేయమన్నారు. ప్రభుత్వం తరపునుంచి పసుపు పంటకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా పోరాడుతా మన్నారు. రాష్ట్రంలో పసుపు పంటను పండించిన రైతన్నలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఎకరా పంటకు 2 లక్షలు ఖర్చయిందని ఎకరాకు 20 క్వింటాళ్లు పసుపు పండిందని క్వింటాకు 7000 రూపాయలు ధర ఉందని ఆ ప్రకారం ఎత్తుకుంటే 50వేల రూపాయలు సగటున రైతు నష్టపోతున్నారన్నారు. గత సంవత్సరము క్వింటాకు గిట్టుబాటు 15 వేల రూపాయలు వచ్చిందని కావున రైతు నష్టపోకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాకు 12 వేల రూపాయలు చొప్పున కొనుగోలు చేసి రైతులనుఆదుకోవాల్సినఆవశ్యకతఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ సోమిశెట్టి .మనోహర్ బాబు,వేణుగోపాల్‌రెడ్డి,సురేంద్ర, శ్రీనివాసులు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు తదితరులు ఉన్నారు.



## మిట్స్ కళాశాలలో అట్టహాసంగా డ్రోన్ టెక్నాలజీ క్లబ్ ప్రారంభం

– కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు డ్రోన్ టెక్నాలజీ క్లబ్ ను ప్రారంభించారు.ప్రస్తుతం డ్రోన్ టెక్నాలజీ రంగంలో ఆవిష్కరణ,పరిశోధన మరియు నైపుణ్య అభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో డ్రోన్ టెక్నాలజీ క్లబ్‌ను విద్యార్థులకు అందుబాటులో ఉండేలా కళాశాల నందు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.మానవరహిత వైమానిక వాహనాలు (యుఏవీల)లో తాజా పురోగతులను,వివిధ పరిశ్రమలలో డ్రోన్‌ల అనువర్తనాలను మరియు డ్రోన్ ఆపరేషన్ మరియు డిజైన్‌లో ఆచరణాత్మక శిక్షణను అన్వేషించడానికి విద్యార్థులు,పరిశోధకులు మరియు సాంకేతిక ఔత్సాహికులకు ఈ క్లబ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.చంద్రశేఖర్,ఇంజనీర్ మరియు డ్రోన్ పైలట్ మరియు సుబేదార్ రవిలు ఏరీస్ సోలుషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో రవి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం, రక్షణ,నిఘా విపత్తు నిర్వహణ వంటి రంగాలలో వైమానిక రోబోటిక్స్,ఆటోమేషన్ మరియు వాస్తవ-ప్రపంచ అనువర్తనాలపై క్లబ్ దృష్టి పెడుతుందని,క్లబ్ విద్యార్థులకు రియల్-టైమ్ ప్రాజెక్టులలో పనిచేయడానికి,పోటీలలో పాల్గొనడానికి మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న డ్రోన్ టెక్నాలజీ రంగంలో పరిశ్రమ నిపుణులతో సహకరించడానికిఅవకాశాలనుఅందిస్తుందన్నారు.ఇందులో భాగంగా డ్రోన్ల ప్రదర్శనలు విద్యార్థులను అలరించాయని ఆయన అన్నారు. డ్రోన్ రంగంలో రూ.వెయ్యి కోట్లకుపైగా పెట్టుబడులు, వందకుపైగా డ్రోన్ పరిశ్రమల స్థాపన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ సంస్థఏపీడ్రోన్‌పాలసీ4.0నుకూడారూపొందించిందని,డ్రోన్ తయారీ ,సేవల రంగం ప్రస్తుతం అత్యంత వేగంగా అభివృద్ధి చెందే రంగంగా గుర్తింపు పొందుతోందని ఆయన అన్నారు.విజయవాడ వరదల సమయంలో డ్రోన్ల ద్వారా ఆహారం,నీటిని సరఫరా చేసిన విధానము మనం మరువలేదిని ఈ సాంకేతికత శక్తిని చాటిందని డ్రోన్లు రియల్-టైమ్ విశ్లేషణలతో విపత్తు సమయంలో సహాయకారిగా నిలిచాయన్నారు.ఈకార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కర్,క్లబ్ కో-ఆర్డినేటర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి ఆటోనగర్ కోర్టు కేసు పరిష్కారాని చొరవ చూపండి

– ఏపీఐఐసీ ఎండిని కోరిన మదనపల్లి ఎమ్మెల్యే జహా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీఐఐసీ ఎండి అభిషిత్ కిషోర్ ఐఏఎస్ ను మంగళగిరిఏపీఐఐసీకార్యాలయంలో బుధవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా రైతు రమణయ్యతోపాటు కలిసి ఆటోనగర్ కేసు విషయమై ఆయనతో చర్చి ంచి దారి సమస్యపరిష్కరించేదిశచర్యలు తీసుకోవాలని కోరారు.సాను కూలంగా స్పందించిన ఏపీఐఐసీ ఎండీ ఆఫీసు ఓఎస్డిని కోర్టు కేసు విషయమై పరిశీలన చేసి త్వరలో సమస్యను పరిష్కరించే దీక్షగా చర్యల చేపడతామని హామీ ఇచ్చారు.ఆటోనగర్ కు సంబంధించిన కేసు గత 15 ఏళ్లుగా కోర్టులో ఉండడంతో ఆటోనగర్‌దారిసమస్యఉండటంతో ఇంతకాల ంఆటోనగర్అభివృద్ధిపనులు జరగక పోవడం బాధాకరమనిఎమ్మెల్యేతెలిపారు.అభిషేక్ కిషోర్ఐఏఎస్‌నుకలిసినవారిలోసీతక యుగంధర్, గురుమూర్తి మంచూరు పాల్గొన్నారు.

## అంగళ్ళు గ్రామం సంతల వేలంలో భారీగా పెరిగిన ఆదాయం

**కురబలకోట మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్ళులో గొర్రెల సంత, టమోటా మార్కెట్,వారపుసంతలకు భారీగా పోటీ పడిన వ్యాపారస్తులు.దీంతో మునుపటి కంటే అధిక ఆదాయాన్ని సొంతం చేసుకున్న గ్రామ పంచాయతీ.వివరాల్లోకి వెళితే బుధవారం ఏర్పాటు చేసిన వేలంపాటలో ఆంగళ్ళు గొర్రెల సంత రూ. 52.30 లక్షలు ఖాదరవల్లి.అంగళ్ళు టమోటా మార్కెట్ రూ. 45.40 లక్షలు పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి. అంగళ్ళు వారపు సొంత రూ. 7.70 లక్షలు యు శ్రీనివాసులు. సొంతం చేసుకున్నారు.

# నిరుపేదల అభ్యున్నతికై ఆవిర్భవించిందే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ

– పాలదర్శకమైన సంక్షేమ అందించిన ఘనత్ మాజీ సీఎం జగనన్నదే – కొనియాడిన మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నాటి నుంచి నేటి వరకు పార్టీని తమ భుజస్కందాలపై మోస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు,నాయకులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,ప్రజల ఆశీస్సులతో శక్తివం తమైన రాజకీయ పార్టీగా ఎదిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా మదనపల్లెలో నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నిరంతరం ప్రజలతోనే మమేకమై ప్రజల కోసం పనిచేస్తూనే వుందన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా సంక్షేమం,అభివృద్ధిని అందించిన ఘనత,ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం,సుస్థిర ఆర్థికవృద్ధిని సాధించడం, దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడమే లక్ష్యంగా ముందుకు వెళ్ళడం జరిగిందని,విలువలకు విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికలలో మళ్ళీ అధికారంలోకి వస్తుందని వెల్లడించారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు.కరోనా విలయతాండవం చేసి అనేక సవాళ్లు ఎదురైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని






కొనియాడారు.2029లో మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి,జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా,జడ్పిటిసి ఉదయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ ఛైర్మన్ వి.మనూజా రెడ్డి,వైస్ ఛైర్మన్ జింకా వెంకటా చలపతి,వి.ఎస్.రెడ్డి చంద్రమౌళి,గువ్వలనాగరాజరెడ్డి,కౌన్సిలర్ఈశ్వర్ నాయక్,జన్నే రాజేంద్ర నాయుడు,బాలగంగాధర్ రెడ్డి,మాధవరెడ్డి,3వ వార్డు నూర్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మహేష్ బాబు,హబీబ్,చరణ్,శారదా రెడ్డి,మేరీ పెద్ద ఎత్తున వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంతగాని ఆధ్వర్యంలో జాబ్ మేళాకు విశేష స్పందన

## నియోజకవర్గం నుంచి భారీగా పాల్గొన్న నిరుద్యోగులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** బుధవారం మండల అభివృద్ధి కార్యాలయ సమూహ ప్రాంతం నందు రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన నిరుద్యోగులు ఈ కార్యక్రమానికి చేసి విచ్చేసి తమతమ దరఖాస్తులను సంబంధిత కంపెనీల ప్రతినిధులకు ఇచ్చి దాదాపు 700 మందికి పైగా నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిసింది. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగులు కోసం ప్రైవేట్ కంపెనీలను ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగస్తులుగా చేయాలనే తపన కలిగి ఈ కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఐటీ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టిన సందర్భంలో నిరుద్యోగ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించివారినిఉద్యోగాలలో చేర్చాలనే ఉద్దేశంతో పలు కంపెనీలతో ఆయనచర్చించి ఉద్యోగ అవకాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. ముఖ్యంగా అమర్, అపోలో, మోటరోలా, సిలి కాన్ కంపెనీలలో పనిచేసేందుకు నిరుద్యోగులను నియమించేందుకు ఈ కంపెనీలు ముందుకు రావడంతో రైల్వే కోడూరు నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించారని తద్వారా పూర్తిస్థాయిలో నిరుద్యోగులను ఈ కంపెనీలలో నియామకం చేయడం జరుగుతుందనిఅన్నారు.అందులో కంపెనీలో చేరిన ఉద్యోగులు ఉచిత ప్రయాణసౌకర్యంమధ్యాహ్నం భోజనం అల్పాహార విందు ఉంటాయని ప్రావీణ్యతను బట్టి జీతాలు కూడా పెంచుతామని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం నిరుద్యోగుల కోసం పలు రకాల పథకాలను , ప్రైవేటు కంపెనీల ప్రావీణ్యతల బట్టి ఉద్యోగులుగా చేర్చాలనే తపనతో ప్రభుత్వం పనిచేస్తున్నదని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ నాగార్జున రావు ,కంపెనీ నేతలు జ్ఞాన శేఖర్ రెడ్డి, పోతురాజు నవీన్ నార్జాల హేమరాజు ,సూర్య ప్రకాష్ నాయుడు కస్తూరి దినేష్ నాయుడు,శివ తో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి





**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా కలెక్టరు అదేశాల మేరకు భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సంకల్ప్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ట్రస్ట్ కార్యాలయం నందు వ్యాపార నిర్వహణ, వ్యవస్థాపకత నైపుణ్య అవకాశాలపై మహిళలకు మూడురోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పార్థసారధి మాట్లాడుతూ మహిళలు నైపుణ్యంతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, అందుకు అవసరమైన సమాచారాన్ని నిపుణుల ద్వారా మూడు రోజులపాటు ఇచ్చే శిక్షణా కార్యక్రమం ఉప యోగ పడుతుందన్నారు. రిసోర్స్ పర్సన్ సునేశ్ మాట్లాడుతూ మన చేయనున్న వ్యాపారం పట్ల అవగాహన ఉండటం ముఖ్యమన్నారు. వ్యాపారాభివృద్ధికి అవసరమైన మెళకువలు తెలుసుకుని పోటీతత్వంతో వ్యాపారంలో విజయం సాధించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి క్రాంతికుమార్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా నైపుణ్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ట్రస్ట్ టైలరింగ్ ట్రైనర్ దీప్తి మాట్లాడుతూ వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కో ఆర్డినేటర్ లు పల్లవి, లోకేష్, మహిళలు పాల్గొన్నారు.

# బస్సులో నలుగురు మహిళలు చేతివాటం, 10 తులాల బంగారు దోపిడి



**రాజంపేట మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నీకు నేను పల్లికి చెందిన సరస్వతి అనే మహిళ బుధవారం ఉదయం 9:30 కు నందులూరు బస్టాండునులో తిరుపతి పోయేదానికి నిలబడి ఉన్నదా ఈ నిలబడి ఉన్న సరస్వతిని గమనిస్తూ నలుగురు మహిళలు ఫాలో అయ్యారు జమ్మలమడుగు నుండి తిరుపతికి పోయే బస్సు నందులూరు లో ఆగింది ఈ సరస్వతి అనే మహిళ తిరు పతి పోయేదానికి జమ్మలమడుగు బస్సులు ఎక్కి సీట్లో కూర్చొ ఉన్నది ఆమెతోపాటు ఈ నలుగురు కేడి మహిళలు అదే బస్సు ఎక్కారు కొంత దూరం పోయిన తర్వాత బస్సు లో ఆమె బస్సు కొనికెనట్టు ఆమె మీద పడటంతో కొంతసేపు మైకమెక్కిందని సరస్వతి మహిళ తెలిపింది ఈ ఈ నలుగురు కేడి మహిళలు కోడూరు వరకు బస్సు టికెట్ తీసుకుని నందలూరు రాజంపేట మధ్యలో ఉన్న ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న బోయినపల్లిలో ఫోన్ వచ్చిందని దిగిపోయారు అంతలోకే ఆమె తన పర్సులో చూసుకోగా దగ్గిర దగ్గిర 10 తులాల బంగారు ఆ నలుగురు మహిళలు దొంగిలించారని గమనించిన ఆమె వెంటనే కండక్టర్ దగ్గరికి పోయి ఈ విధంగా జరిగిన సంఘటన చెప్పటంతో కండక్టర్ డ్రైవరు మన్నూరు పోలీస్ స్టేషన్ ఆ పేరు ఈ సరస్వతి మహిళ జరిగిన సంఘటన విషయంపై రాజంపేట మన్నూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినది ఈ ఈ నలుగురు కేడి మహిళలు శాఖ చిక్కగా 10 నిమిషాల్లోనే పది కిలోమీటర్ దూరం వచ్చేలోపే పరితులాలు బంగారని కొట్టేశారు ఇటువంటి సంఘటనలు తరచూ బస్సుల్లో జరుగుతూనే ఉన్నాయి. ఈ కేడి మహిళలు బస్టాండ్లో నిలబడి రెక్కీ నిర్వహించి ఈ విధంగా బస్సులో దోపిడీ చేస్తూ మహిళలను మోసం చేస్తూ అలాగే మగవారి జోబి నుండి సెల్ఫోన్లో సత్కరించటం జరుగుతున్నవి ఇది పోలీసులు కూడా గమనించవలసిన విషయాలు నందలూరు బస్టాండ్ లో రద్దీ గుండె వేళలో ప్రతిరోజు సెల్ఫోన్లో పర్సులో పోతున్నట్టు బస్టాండ్ లో జరుగుతుంది ఈ చిన్న చిన్న వస్తువులు పోయినవారు పోలీస్ స్టేషన్ పోలేక బాధపడుతూ పోతుంటారు నందలూరు బస్టాండ్ లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉన్న వారు వాటి గమనించకపోవడం చాలా నిర్లక్ష్యం ఈ విధంగా ఈ మహిళ దగ్గర 10 లక్షలు విలువచేసే బంగారును 10 నిమిషాల్లో పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయటం ఆ బాధ పడుతూ ఏం చేయాలా అనే దిక్కుతో చని స్థితిలో పోలీస్ స్టేషన్లో బిక్కుబిక్కుని చూస్తున్న సరస్వతి బస్సులోనిప్రయాణికులు కూడా పోలీస్టేషన్లో జరిగిన సంఘటన గురించి కూడా సీఐ ఆలీ గారికితెలిపారుపదినిమిషాల్లో 10 కిలోమీటర్ల దూరంలోనే ఈ సంఘటన జరుగుతున్న దంటే వీరు ఎలాంటి కిలాడి లేడీ లో అని ప్రయాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం కావాలి

## – శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మార్చి 14 అనగా (శుక్రవారం) పిఠాపురం లో జరుగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ దిగ్విజయం కావాలని మదనపల్లి నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు ఆధ్వర్యంలో బర్మావీధి సాయిబాబా ఆలయం నందుబుధవారంప్రత్యేకపూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ కోసం బస్సులు, కార్లు,భోజనం వసతులు కల్పించామన్నారు. ఇవాళ ప్రచార రథం కూడా మదనపల్లి నియోజకవర్గం అన్ని మండలాల్లో తిరుగుతూ ప్రజలు అవగాహనకల్పించడం జరిగింద న్నారు. గత ఎన్నికల్లో 100 శాతం స్థానాల్లో విజయంసాధించిందని, ఈనేపథ్యంలో జరు గుతున్న ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నాయకులు, కార్య కర్తలు, వీరమహిళలు, అభిమానులు విచ్చేసి సంబరాలు చేసుకొనే సమయన్నారు. అదేవిధంగాఉప్పు ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ఇచ్చేఅమూల్యమైన సందేశాన్నిఆలకిం చాలనికోరుతూ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని,సభనివిజయవంతం చేయడా నికిసహాకిరంచాలని ఆయన పిలుపునిచ్చారు.

# పలు ప్రాంతాల్లో జాతీయ పశు వ్యాధి నియంత్రణ టీకాలు



**రాజంపేట రూరల్ ,మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని రాంనగర్, నూనె వారి పల్లి వివిధ ప్రాంతాల్లో రాజంపేట డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాల కులు డాక్టర్ వై విజయ భాస్కరరావు ఆధ్వర్యంలో జాతీయ పశువు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు టీకాలు వేశారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు, బ్రూ సెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను పశువులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతలను పాటి రైతులకు వివరించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ప్రాంతీయ పశు వైద్య శాల డాక్టర్ కె ప్రతాప్ మాట్లాడుతూ బ్రూ సేల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను నాలుగు నుండి 8 నెలలు పేయ్య దూడలు, ఆవులు లేదా గేదెలలో వేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 146 గాలికుంటు వ్యాధి టీకాలను, 28 బ్రో సెలెస్ టీకాలను పశువులకు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హత్యరాల పశు వైద్యాధికారిని డాక్టర్ కే భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఎం వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతిలో మంచి ఉత్తీర్ణత సాధిస్తే భవిష్యత్తును బంగారం

## తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్



**కురబలకోట, మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం,ముదివేడు జడ్పీ ఉన్నత పాఠశా లలోపదవతరగతివిద్యార్థులవీడ్కోలు కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అయూబ్మ ఆధ్వర్యంలో ఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలకు సంబం ధించిన ఆయన పరీక్ష సామాగ్రిని విద్యా ర్థులకు అందించి పరీక్షలు బాగా వ్రాసి మంచి ఉత్తిర్ణత సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయుల కు మంచి పేరు తీసుకు రావాలని మీ భవిష్యత్ కు మంచి పునాది వేసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కార్యదర్శి మోహన్ రెడ్డి స్కూల్ చెర్మన్ భావజాన్, అబ్జల్, బాజి, సాదిక్, ఇందాద్, షావుల్, తాజు హరిసింగ్,ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో రోబోటిక్ మైండ్స్ అంశంపై వర్క్ షాప్

– హాజరైన సిఏఐఆర్ సైంటిస్ట్-డి డి.శ్రీనివాసులు రెడ్డి,డిఆర్డిఓ డైరెక్టర్ సరస్వతి





**కురబలకోట,మేజర్ న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్లు సమీపం నందు ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు రోబోటిక్ మైండ్స్ మిషన్ లెర్నింగ్ మరియు ఆటోమేషన్ అనే అంశంపై బుధవారం ఐఎస్టిఈ ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఒకరోజు వర్క్ షాపు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.శ్రీనివాసులు రెడ్డి సైంటిస్ట్-డి,సిఏఐఆర్,డిఆర్డిఓ డైరెక్టర్ సరస్వతి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూర్.శ్రీనివాసులు రెడ్డి డిఆర్డిఓ ఆపరేషన్ మరియు సిస్టమ్స్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా రోబోటిక్స్ రాబోయే కాలంలో ఎన్ని ఉద్యోగాలు ఏర్పాటు చేస్తాయి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రస్తుత తరంగంలో రోబోటిక్స్ అవసరం ఉన్నదని అన్నిరంగాలలో డిఫెన్స్ గవర్నమెంట్ మిలిటరీ మరియు అన్ని పరిశ్రమలలో రోబోటిక్ టెక్నాలజీ ప్రస్తుతం అవసరమైందని,ఈ అవసరానికి అనుగుణంగా విద్యార్థులందరూ తమ మేధస్సును పెంపొందించు కోవాలని,తద్వారా విద్యార్థులందరూ ఉజ్జల భవిష్యత్తు సాధించాలని,దానికి తగ్గట్టుగా ఇప్పటినుంచి ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని ఇండస్ట్రీకి అవసరమయ్యే నాలెడ్జిని పెంపొందించుకోవాలని తెలియజేశారు.కార్యక్రమం ఐఎస్టిఈ ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆర్గనైజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి విద్యార్థులకు తగు సూచనలు చేశారు.విద్యార్థులందరూ నైపుణ్య అభివృద్ధి పెంపొందించుకొని త్వరగా జీవితంలో మంచిగా స్థిరపడాలని ఆకాంక్షించారు.

# హత్య కేసులో నిందితులు అరెస్టు : సీఐ వరప్రసాద్



**సంబేపల్లి, మేజర్ న్యూస్ :** సంబే పల్లి మండలంలోని నారాయణ రెడ్డి పల్లి గ్రామం ముదినేని వడ్డిపల్లి వద్ద రెండు వారాల క్రితం టిడిపి కార్యకర్త తిరుపతి వారాధి హత్య కేసులో ఏ1 చిన్ని కృష్ణ ఎ2 బెల్లం ఆనంద్ రెడ్డిలను మంగళవారం పోలీసులు అరెస్టు చేసినట్లు రాయచోటి రూరల్ వరప్రసాద్ తెలిపారు.నారాయణరెడ్డి పల్లి గ్రామం ముదినేని వడ్డిపల్లి కు చెందిన తిరుపతి వారాది వయసు 77 సంవత్సరాలు రెండు వారాల క్రితం హత్యకు గురి కావడం రావడం జరిగిందనీ, ఇతను తెలుగుదేశం పార్టీలో గ్రామంలో చాలా క్రియాశీలక కార్యకర్తగా వ్యవహరిస్తున్నారన్నారు.వివరాలలోకి వెళ్తే వారాది 40 సంవత్సరాల క్రితం దుద్యాల దిన్నెపల్లి నుండి ముదినేని వడ్డేపల్లి కు వచ్చి స్థిరపడి గ్రామంలో గ్రామస్తులతో మమేకమై టిడిపి పార్టీలో చాలా చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చొరవతో గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయల కోసం నిరంతరం కృషి చేస్తూ ఉండేవాడు. ఇధి జీర్ణించు కొలేని అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆనందరెడ్డి గతంలో ఒకసారి ఫోన్ చేసి మా గ్రామ విషయంలో కలుగ జేసుకోవద్ధని బెదిరించాడు అన్నారు. ఈ మధ్య కాలంలో ఉపాధి హామీ కింద ఐదులక్షల రూపాయల కాంట్రాక్టు పని వారధి కి ఇవ్వడంతో పాటు అలాగే గ్రామానికి సంబంధించి మరో 44 లక్షల రూపాయల రోడ్డు మరియు కల్వర్టు నేను చేస్తాను ఈ కాంట్రాక్టు పని ఎవరికీ ఇవ్వనని ఈ పని చేసి గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని గ్రామస్తులుతో వారాధి చెప్పినందున ఎక్కడి నుంచో వచ్చి గ్రామంలో పెత్తనం చెలాయిస్తూ గ్రామానికి సంబంధించిన కాంట్రాక్టు పనులు తీసుకుంటూ ఉన్నందున వారాధిపై కక్ష పెంచుకున్న మదనపల్లి చిన్నికృష్ణ అదే గ్రామానికి చెందిన వ్యక్తి మరియు బెల్లం యోగా నంద రెడ్డి ఇద్దరు కలిసి పథకం ప్రకారం వారాధి ప్రాణంతో ఉన్నంతవరకు కాంట్రాక్టు పనులు రావని గ్రామంలో ఎలాంటి ఆధిపత్యం చెలాయించడం కుదరదని భావించి ఈర్ష ద్వేషాలతో రగిలిపోయి అసూయతో కుట్రపన్ని పథకం ప్రకారం 02.03. 2025వ తేదీన మల్లూరు అమ్మ గుడి వద్ద సిమెంట్ కు కాపలాగా కొండవీటి చెట్టు కింద ఉన్న వారాధి నిద్రిస్తుండగా బెల్లం ఆనందరెడ్డి ప్రోద్బలంతో మదనపల్లి చిన్ని కృష్ణ వారాధిని బండరాతితో కొట్టి అతి కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది ఇరువురి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం పాల్గొన్నారు.

# పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** నిరుద్యోగ యువత కళ్ళల్లో ఆనందమే మా నారా లోకేష్ ధ్యేయం పంతగాని నరసింహ ప్రసాద్, రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో . తిరుపతి, చిత్తూరు, జిల్లాలో ఉన్న ప్రముఖ కంపెనిలు. అమర్ రాజా, మోటరోలా,ఎస్బిఐక్రెడిట్కార్డ్స్, అపోలో ఫార్మసి కంపెనీల ప్రతినిధులు పంతగాని నరసింహ ప్రసాద్ ఆహ్వానం మేరకు. విచ్చేసి. సుమారు 280 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది, పంతగాని మాట్లాడుతూ ప్రజలకు, నాకు మధ్య ఏవిధమైన రాజకీయాలు లేవు అని. రైల్వేకోడూరులోని ప్రజలకు ఎప్పుడైనా, పదవి ఉన్నా లేకున్నా, నిరంతరం మీ సేవలో కొనసాగుతానని, ఉద్యోగం కోసం కుటుంబాన్ని వదిలి ఎవరు కూడా విదేశాలలో ఇబ్బంది పడవలసినఅవసరం లేదని అన్నారు.ఉద్యోగం పొందిన ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలుతెలుపుతూ, మీరు, మీకుటుంబాలతో సుఖ సంతోషంగా ఉండాలని. బయట రాష్ట్రాలలో ఇబ్బంది పడకూడదని తెలిపారు.



# పలు సమస్యలపై మంత్రికి అర్జీలు సమర్పించిన బాధితులు

ప్రజాసేవకే అధిక ప్రాధాన్యతనిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** రాష్ట్రరవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి బుధవారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు పలు సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజల సమస్యలను ఓపికగా విని సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ముందుకు వెళుతూ ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నారు.

# సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్



**సిద్ధవటం మేజర్న్యూస్ :** ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిద్ధవటం ఒంటిమిట్ట అట్లూరు మండలాల్లో సారా విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలియజేశారు మండల కేంద్రమైన సిద్ధవటం ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ పరిధిలోని సిద్ధవటం అట్లూరు ఒంటిమిట్ట గ్రామాలలో నాటు సారా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయనహెచ్చరించారుకొన్ని పల్లె ప్రాంతాలలో నిఘా వేసి ఉంచామని తెలియజేశారు

# 14న పిఠాపురంలో జరిగే జనసేనపార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

– జనసేన నాయకులు మర్రి రెడ్డయ్య

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** మార్చి 14వ తారీఖున పిఠాపురంలో జరిగే 12వ జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోడూరు జనసేన సీనియర్ నాయకులుమర్రిరెడ్డి ప్రసాద్ పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి పిఠాపురం రావడానికి బస్సుల సౌకర్యం కూడాకల్పించామనిఈసందర్భంగా తెలియడంజరిగింది.ఈ సందర్భంగా 12వ జనసేన పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు జనసేన పార్టీ అధిపతి పవన్ కళ్యాణ్ కి మరియు జనసేన పార్టీ క్యాడర్ కు తెలుపడం జరిగింది.



# హామీల అమలుకు ప్రభుత్వం మెడలు వంచుతాం

కూటమి అబద్ధపు హామీలతో.. వైసిపి ఓటమి

**రాజంపేట మేజర్న్యూస్:** ఎన్నికల్లో కూటమి పార్టీ బూటకపు హామీలు ఇవ్వడం వల్ల వైఎస్ఆర్సిపి అధికారం కోల్పోయిందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం రాజంపేటలోని కార్యాలయంలో నిర్వ హించారు.. ఆయన మాట్లాడుతూ.. ఎన్ని కేసులు పెట్టి, ఇబ్బంది పెట్టినా ప్రజల పక్షాన నిలబడతామని అన్నారు. హామీలు నెరవేర్చేల ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. అందరికీ అమ్మ ఒడి వేస్తామంటే ప్రజలు ఆశపడ్డారని, ఈరోజు హాల్ టికెట్లు తీసుకోలేక ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఫ్యూచర్ చెల్లించలేకపోవడం వల్ల ఫీజులు చెల్లించకపోవడం వల్ల హాల్ టికెట్లు రాక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు.

